# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సిఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**

**తేదీ:** 25.02.2026

ప్రజారాజధాని అమరావతిలో పర్యటించిన ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) బృందం

ఆసియా అభివృద్ధి బ్యాంకు(ADB) బృందం బుధవారం ప్రజారాజధాని అమరావతిలో పర్యటించింది. ఏడీబీ(మనీలా), ఇండియా రెసిడెంట్ మిషన్ నుంచి మొత్తం అయిదుగురు సభ్యుల బృందం అమరావతిలో పర్యటించింది.

ఉదయం ఏడీబీ బృందం ఉండవల్లి పంప్ హౌస్, అమరావతి ట్రంక్ ఇన్ఫ్రా పనులు, LPS జోన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు వివిధ సైట్లలో జరుగుతున్న పనులను పరిశీలించింది. APCRDA , ADCLలోని ముఖ్య అధికారులు బృందంలోని సభ్యులకు అమరావతిలో ప్రణాళికాయుతంగా పనులు జరుగుతున్న తీరును, ఆయా ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. అనంతరం బ్యాంకు బృందం రాయపూడిలో APCRDA ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్., అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ ఐ.ఏ.ఎస్., APCRDA, ADCL నుంచి పలు విభాగాల ముఖ్య అధికారులతో భేటీ అయ్యింది. రాజధాని అమరావతిలోని వివిధ ప్రాజెక్టులు, ట్రంక్ ఇన్ఫ్రా పనులలో పురోగతిని కమిషనర్ గారు ADB బృందానికి వివరించారు.

అనంతరం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఐ.ఏ.ఎస్., పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఐ.ఏ.ఎస్., ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఐ.ఏ.ఎస్.లను కలిశారు. ఈ భేటీలలో అడిషనల్ కమిషనర్ అమిలినేని భార్గవ తేజ ఐఏఎస్ పాల్గొన్నారు. రాజధాని అమరావతి ప్రాజెక్టు పనులలో పురోగతి, ఏడీబీ అందజేస్తున్న ఆర్థిక సహకారం తదితర అంశాలను బృందంలోని సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించారు.

ఏడీబీ బృందంలోని సభ్యుల వివరాలు:

Executive Director’s office, ADB, Manila
1. Mr. L. Satya Srinivas, Executive Director
2. Mr. Ponnuraj, Advisor to Executive Director

ADB, India Resident Mission
1. Ms. Mio Oka, Country Director
2. Mr. Sanjay Divakar Joshi, Principal Urban Development Specialist
3. Mr. Ashwin Hosur Viswanath, Senior Project Officer (Urban)

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డీఏ**

# Andhra Pradesh Capital Region Development Authority (APCRDA),

**Office of the Commissioner,**
5th Floor, Rayapudi Post, Thullur Mandal, Amaravati – 52223

**Press Release**
Date: 25.02.2026

**ADB Delegation Visits Amaravati to Review Capital City Development and Strengthen Institutional Collaboration**

A high-level delegation from the Asian Development Bank (ADB), comprising senior representatives from ADB Manila and the India Resident Mission, visited Amaravati to review ongoing development initiatives, assess infrastructure progress, and engage in strategic discussions with Andhra Pradesh Capital Region Development Authority (APCRDA) officials. The visit reflects the continued partnership between APCRDA and ADB in advancing sustainable, resilient, and future-ready urban development in the Capital Region.

The delegation included Mr. L. Satya Srinivas, Executive Director, Asian Development Bank; Mr. Ponnuraj, Advisor to the Executive Director; Ms. Mio Oka, Country Director, India Resident Mission; Mr. Sanjay Divakar Joshi, Principal Urban Development Specialist; and Mr. Ashwin Hosur Viswanath, Senior Project Officer (Urban). The visiting team undertook a field visit across key project locations in Amaravati to understand the progress of integrated capital city planning.

During the field visit, Sri A. Bhargav Teja, I.A.S., Additional Commissioner, APCRDA, briefed the ADB delegation on the planning framework, infrastructure execution strategy, flood mitigation systems, and phased development approach being implemented across the capital city region. The team commenced the visit from the Undavalli Pumping Station and travelled along Karakatta–E3–N9–E6 corridors, covering Zone 3A, E6–Thullur Road–E7 stretch, Zone 2B, Gravity Canal along N16, E3 and West Park Road corridors, and key alignments including E12, N9 and E3 before reaching the APCRDA Office. The significance of trunk infrastructure, land pooling scheme layouts, institutional zones, and major mobility corridors in shaping Amaravati as a sustainable and well-integrated capital city was explained in detail.

A detailed meeting was held at the APCRDA Office under the leadership of Sri K. Kanna Babu, I.A.S., Commissioner, APCRDA, and Sri A. Bhargav Teja, I.A.S., Additional Commissioner, APCRDA, along with senior officials including Ms. Uma

Adusumilli, Director Strategy – Planning & Resource Mobilisation; Ms. P. Jayasree, Nodal Officer (GRM) / Legal; and other APCRDA and ADCL officials. APCRDA officials presented the progress of capital city development, project execution frameworks, and governance initiatives.

As part of the programme, demonstrations on Digital Twin technology and ICT-enabled construction monitoring tools were showcased, highlighting APCRDA's adoption of technology-driven planning, transparency, and citizen-centric governance. Discussions also focused on strengthening institutional coordination, sustainable infrastructure planning, and financing mechanisms to accelerate Amaravati's development trajectory.

At the conclusion of the APCRDA visit, the ADB delegation was presented with Andhra Pradesh Geographical Indication (GI) products as a gesture of goodwill and appreciation, reflecting the State's rich cultural heritage and extending a warm send-off to the visiting team.

Subsequently, the ADB delegation visited the State Secretariat, where they met Sri K. Vijayanand, I.A.S., Chief Secretary of Andhra Pradesh, and Sri S. Suresh Kumar, I.A.S., Principal Secretary, Municipal Administration and Urban Development (MAUD), along with senior officials of the Government of Andhra Pradesh. Discussions were held on strengthening institutional coordination, accelerating infrastructure development, and advancing strategic initiatives aimed at the upliftment and long-term growth of Amaravati as the State's capital city.


The ADB delegation's engagement with APCRDA and the Government of Andhra Pradesh underscores Amaravati's growing international collaboration and commitment to planned, inclusive, and environmentally responsive capital city development. The visit forms part of a broader programme involving consultations with senior state leadership to align development priorities and enhance long-term cooperation.

**Commissioner's Office,**
**APCRDA**

సాక్షి

# రాజధానిలో ఏడీబీ బ్యాంకు బృందం పర్యటన

**తాడికొండ:** ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల బృందం బుధవారం రాజధాని అమరావతిలో పర్యటించింది. ఏడీబీ(మనీలా), ఇండియా రెసిడెంట్ మిషన్ నుంచి మొత్తం అయిదుగురు సభ్యుల బృందం అమరావతిలో పర్యటించగా ఉదయం ఏడీబీ బృందం ఉండవల్లి పంప్ హౌస్, అమరావతి ట్రంక్ ఇన్ఫ్రా పనులు, ఎల్‌పీఎస్ జోన్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు వివిధ సైట్లలో జరుగుతున్న పనులను పరిశీలించింది. ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్‌లోని ముఖ్య అధికారులు బృందంలోని సభ్యులకు అమరావతిలో ప్రణాళికాయుతంగా పనులు జరుగుతున్న తీరును వివరించారు. అనంతరం బ్యాంకు బృందం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కె.కన్నబాబు, అడిషనల్ కమిషనర్ ఎ.భార్గవతేజ, సీఆర్డీఏ, ఏడీసీఎల్‌ల నుంచి పలు విభాగాల ముఖ్య అధికారులతో భేటీ అయ్యారు. రాజధాని అమరావతిలోని వివిధ ప్రాజెక్టులు, ట్రంక్ ఇన్ఫ్రా పనులలో పురోగతిని కమిషనర్ బృందానికి వివరించారు. అనంతరం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, పురపాలక-పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్లను కలిశారు. ఏడీబీ బృందం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనీలా, ఎల్.సత్యశ్రీనివాస్, అడ్వైజర్ పొన్నురాజ్, ఏడీబీ ఇండియా రెసిడెంట్ మిషన్ కంట్రీ డైరెక్టర్ మియో ఒకా, ప్రిన్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ సంజయ్ దివాకర్ జోషి, సీనియర్ ప్రాజెక్టు ఆఫీసర్ అశ్విన్ హోసూర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



**వివరాలు తెలుసుకుంటున్న ఆసియా అభివృద్ధి బృందం**